Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com 06 సోమవారం, జనవరి 2025 సంపుటి :2 సంచిక: 104 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-



## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే

తెలంగాణ వీణ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని దివాళాకోరు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు.దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడమే అని అన్నారు.కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. మూర?ంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైందని తెలిపారు.రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని కేటీఆర్ అన్నారు. సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారని.. మరి రేవంత్ అప్పు చేసి ఢిల్లీకి మూటలు పంపుతున్నారా అని ప్రశ్నించారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు అని.. దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు అని ఎద్దేవా చేశారు. రూ. 5,943కోట్ల రెవెన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని తెలిపారు. రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు అబద్ధం మాట్లాడుతున్నారని మండిపడ్డారు.



## గ్రూప్-1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం

### ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్ రెడ్డి

### ఏడాది కాలంలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడి

### దేశంలోనే ఇదొక రికార్డు అని స్పష్టీకరణ

తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏడాది కాలంలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. పదేళ్లుగా పేరుకుపోయిన ఉద్యోగాలు ఇప్పుడు ఇస్తున్నామని తెలిపారు.


గత 14 ఏళ్లలో గ్రూప్-1 నియామకాలు చేపట్టలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఎన్నడూ ఒకేసారి 563 గ్రూప్-1 ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. తాము గ్రూప్-1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. మార్చి 31 లోపు గ్రూప్-1 నియామకాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ఇక, తెలంగాణ క్యాడర్ అధికారులు కేంద్రంలో ఉన్నా... రాష్ట్రం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను..

### నటి పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్

తెలంగాణ వీణ

ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికపుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ . ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. త్రివిక్రమ్ పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటివరకు త్రివిక్రమ్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ .అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## లాలూతో కలవడం పొరపాటే..

### తెగేసి చెప్పిన బీహార్ సీఎం నితీశ్ కుమార్..!





## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు..

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్

తెలంగాణ వీణ

హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇతర నాయకులను నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ చేసిన మోసంపై వరంగల్ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చే ప్రయత్నం చేస్తే అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు.రైతు భరోసా కింద ఎకరాకు రూ. 7,500 ఇస్తామని చెప్పి మాట తప్పిన మీ తీరును చూసి యావత్ తెలంగాణ రైతాంగం చీదరించుకుంటున్నదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడ రైతులు తిరగబడతారో అని.. మంత్రుల పర్యటనల్లో భారీగా పోలీసులను మోహరించి ఎన్నాళ్ళు తప్పించుకుంటారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా మిమ్మల్ని ఎండగడుతూనే ఉంటామని.. ఎక్కడిక్కడ నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




## ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

రైతు భరోసా ఎగ్గొట్టారంటూ విపక్షాల విమర్శలు

స్పందించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

రైతు భరోసా మొత్తాన్ని కూడా రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామన్న పొన్నం- కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడి




## ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌ను డీకోడింగ్ చేస్తే మిలియన్ డాలర్లు: ఎంకే స్టాలిన్

చెన్నై:తెలంగాణ వీణ

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భారీ బహుమతి ప్రకటించారు. ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌లను డీకోడ్ చేసి సరిగా అర్థం చేసుకునే వారికి ఒక మిలియన్ అమెరికా డాలర్లు (సుమారు రూ. 8.5 కోట్లు) ఇస్తామని అన్నారు. ఆదివారం చెన్నైలో సింధూ నాగరికత శతాబ్ది ఉత్సవాల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ఒకప్పుడు ఎంతో ఉన్నతంగా విలసిల్లిన సింధూ నాగరికత లిపిని మనం ఇప్పటికీ స్పష్టంగా అర్థం చేసుకోలేకపోతున్నామని అన్నారు. ఈ చిక్కుముడిని పరిష్కరించడానికి చరిత్రకారులు, పండితులు, పరిశోధకులు నేటికీ కృషి చేస్తూనే ఉన్నారని తెలిపారు. ఈ ప్రయత్నాలను ప్రోత్సహించడానికి, ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌ను డీకోడ్ చేసి ఈ చిక్కుముడిని పరిష్కరించే వ్యక్తులు లేదా సంస్థలకు మిలియన్ అమెరికా డాలర్ల నగదును బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.

కాగా, సింధూ నాగరికత, తమిళనాడు మధ్య చాలా సంబంధాలున్నాయని సీఎం స్టాలిన్ తెలిపారు. సింధూ లోయలోని కళాఖండాలు, తమిళనాడులోని ప్రదేశాలు, కళల మధ్య పోలికలు ఉన్నాయని చెప్పారు. అద్భుతమైన ఈ సారూప్యతలను వెల్లడించే పరిశోధన ఫలితాలను కూడా ఆయన ఉదాహరించారు.మరోవైపు అత్యంత పురాతన పట్టణ సమాజాలలో సింధూ లోయ నాగరికత ఒకటి. అధునాతన పట్టణ ప్రణాళిక, కళలు, లిపికి ఇది ప్రసిద్ధి చెందింది. అయితే ఇండస్ వ్యాలీ లిపి నేటికీ పూర్తిగా అర్థం కాకుండా ఉంది. అలాగే ఈ అధునాతన నాగరికత క్షీణితకు సంబంధించిన రహస్యం కూడా చరిత్రకారులు, పరిశోధకులకు అంతుపట్టలేదు.



## శిక్ష పడ్డ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లోకి..

### అమెరికా చరిత్రలో ట్రంప్ ‘రికార్డు’



న్యూయార్క్: తెలంగాణ వీణ

మెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్ట్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హవాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు.అయితే ఆయన శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 20న ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండగా, 10వ తేదీన ఆయనకు శిక్ష విధిస్తామని మర్చన్ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన జైలు శిక్ష అనుభవించకుండా, జరిమానా చెల్లించకుండా అన్ కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేస్తామని జడ్జి తెలిపారు. శృంగార తార స్మార్టీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారని ఆరోపణలు వచ్చాయి. 2016 ఎన్నికల్లో ఆమె దీనిపై నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారన్నది ఆరోపణ.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## పెట్టుబడులు తెస్తే పేరు బద్నామా?

'ఫార్ములా-ఈ' రేసులో భాగంగా కేటీఆర్‌పై కేసు నమోదైందన్న వార్త నాకు నవ్వు తెప్పించడమే కాదు, ఆశ్చర్యంగానూ అనిపించింది. 'ఫార్ములా-ఈ' రేస్‌కు ముందునుంచి జరుగుతున్న అనేక కార్యక్రమాల్లో అప్పుడు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్కో) చైర్మన్ హోదాలో నేను కూడా పాల్గొన్నాను. వారం రోజుల పాటు జరిగిన ఈవెంట్లన్నింటినీ దగ్గరుండి చూశాను. హైదరాబాద్‌ను ఈవీ హబ్‌గా మార్చేందుకు, ఈ రంగంలో పెట్టుబడులు రాబట్టి, తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేసిన చాలా కార్యక్రమాల్లో టీఎస్ రెడ్కో ఆనాడు భాగస్వామిగా ఉన్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పెట్టుబడులు తిరోగమన దిశలో ఉన్నాయి. ఉద్యోగాల కల్పన గణనీయంగా తగ్గింది. ఆదాయం తగ్గడంతో ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేక రేవంత్ సర్కారు ఆపసోపాలు పడుతున్నది. ప్రతి దానికి గత సర్కారు మీద నెపం నెట్టేస్తున్నది. అంతర్జాతీయ వేదికలపై రాష్ట్రం పరువు తీస్తున్నది. రాష్ట్రంపై ప్రేమ ఉన్నవారికీ, కాసులపై ప్రేమ ఉన్నవారికీ మధ్య తేడా ఇదే. ఈవీల వినియోగంపై సెమినార్లు, కొత్త కంపెనీల వాహనాల లాంచింగ్‌లు, ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న కంపెనీలు కొత్తగా తీసుకొచ్చిన ఎలక్ట్రిక్ కార్లను పరిచయం చేయడం.. ఇలా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ-మొబిలిటీ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ఈ వేదికల మీదనే పరిశ్రమలశాఖ మంత్రిగా కేటీఆర్ ప్రకటించారు.ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీలకు మౌలిక వసతులు కల్పిస్తామని, వినియోగదారులకు ట్యాక్స్ మినహాయిస్తామని తెలిపారు. దీంతో అనేక అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడుల పెట్టేందుకు మన రాష్ట్రంవైపు చూశాయి. ఆ వారంలో అమర్ రాజా రూ.9,500 కోట్లతో లిథియం అయాన్ గిగా ఫ్యాక్టరీ, హ్యుందయ్ రూ.1400 కోట్లు, బిలిటీ ఎలక్ట్రిక్ రూ.1100 కోట్లతో త్రీ వీల్ ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ, అలాక్స్ రూ.750 కోట్లు, అటెరో రూ.600 కోట్లతో బ్యాటరీ రీసైక్లింగ్ కంపెనీ, గ్రాఫ్టన్ రూ.150 కోట్లు, అపోలో టైర్స్, బోష్ 3,000 ఉద్యోగాల కల్పన లాంటి చాలా ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కంపెనీలు, బ్యాటరీ తయారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. 'ఫార్ములా- ఈ' రేస్ వల్ల రూ.700 కోట్ల వరకు రాష్ట్ర ఖజానాకు లాభం జరిగిందని అనేక అంతర్జాతీయ కంపెనీలు వెల్లడించాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏమంటే%ా% రేస్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.35 కోట్లు మాత్రమే.హైదరాబాద్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలని కేటీఆర్ నిర్ణయించుకున్నారు. అందుకే సిటీ నడిబొడ్డున, సెక్రటేరియట్ పక్కన ఎన్టీఆర్ గార్డెన్స్ చుట్టూ ఉన్న రోడ్డునే ట్రాక్‌గా నిర్మించారు. హైదరాబాద్ అందాలను ప్రపంచదేశాలు లైవ్‌లో చూసి నివ్వెరపోయాయి. ఆ రోజు రేస్‌కు నేను కూడా హాజరయ్యాను. కొన్ని వందల మంది విదేశీయులు, దేశ నలుమూలల నుంచి ప్రముఖులు రేస్ చూడటం కోసమే వచ్చారు. సిటీని చూసి ముగ్ధులయ్యారు. అంత గొప్ప ఈవెంట్ నిర్వహించిన కేటీఆర్‌పై కేసు పెట్టడమంటే ఎంత పిచ్చితనం!కేసీఆర్, కేటీఆర్.. తెలంగాణకు పెట్టుబడులు మోసుకొచ్చారు. తెలంగాణ బాగుకోసం పనిచేశారు. మౌలిక వసతులు కల్పించారు. నరకానికి నకళ్లుగా ఉన్న హైదరాబాద్ రోడ్లను అద్దంలా మార్చారు. ట్రాఫిక్ నరకం నుంచి ప్రజలను తప్పించేందుకు ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించారు. ప్రము సినీ నటులు రజినీకాంత్, లయ లాంటి వాళ్లు 'తాము ఇండియాలో ఉన్నామా? అమెరికాలో ఉన్నామా?' అని ఆశ్చర్యపోయారు. ఈ స్థాయిలో వసతుల కల్పన జరిగింది కాబట్టే ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయి. అందుకే ఐటీ ఎగుమతుల్లో దేశంలోనే హైదరాబాద్ అగ్రస్థానానికి దూసుకువెళ్లింది. 2014లో రూ.57,258 కోట్లున్న ఐటీ ఎగుమతుల విలువ 2023-24కు వచ్చేసరికి రూ. 2,70,000 కోట్లకు దూసుకువెళ్లింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఐటీ రంగంలో ఉపాధి కల్పన కూడా గణనీయంగా పెరిగింది. 2014 వరకు రాష్ట్రంలో 3,23,396 ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య 2023-24 వరకు 9.5 లక్షలకు పెరిగింది. ఇందులో ఒక్క 2023లోనే 1,30,000 మంది కొత్తగా ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాలు పొందారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉన్నది.అనుమతులు సరళతరం చేయడం ఐటీ రంగంలో పెట్టుబడులకు ఊతమిచ్చింది. అమెజాన్, గూగుల్ సంస్థలు తమ రెండో ప్రధాన కార్యాలయాలను హైదరాబాద్‌లో నెలకొల్పాయి. మైక్రోసాఫ్ట్, యాపిల్ వంటి సంస్థలు తమ శాశ్వత కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయి. అమెజాన్ వెబ్ సర్వీసెస్ రూ.36,600 కోట్ల పెట్టుబడులకు సిద్ధమైంది. దాదాపు 7.3 ఎకరాల్లో గూగుల్ అతిపెద్ద క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నది. ఫాక్స్‌కాన్ కూడా అతిపెద్ద క్యాంపస్‌ను నిర్మించింది. టీ హబ్, టీ వర్క్స్‌తో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఓ వేదిక ఏర్పాటైంది. ఫలితంగా టీ హబ్ ఇప్పుడు ఆవిష్కరణలకు ప్రధాన వేదికైంది. ఉప గ్రహాలను తయారుచేసే స్థాయికి ఎదిగింది.

మొదటిపేజీ తరువాయి

## లాలూతో కలవడం పొరపాటే..

బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్‌కు తమ తలుపులు తెరిచే ఉన్నాయని ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యపై జేడీయూ సీనియర్ నేత నితీశ్ స్పందించారు. మళ్లీ లాలూ ప్రసాద్ యాదవ్‌తో కలిసే ప్రసక్తి లేదన్నారు. మళ్లీ ఆ పొరపాటు చేయబోనని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల తర్వాత, 2020 తర్వాత రెండు దఫాలు ఆర్జేడీ సారధ్యంలోని గ్రాండ్ అలయెన్స్‌లో జనతాదళ్ యూ నేత నితీశ్ కుమార్ జత కట్టారు. కానీ కూటమి పక్షాల మధ్య విభేదాలతో ఆయన తిరిగి బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏలో చేరారు.'పవర్ కోసం ఎవరైనా ఏమైనా చేస్తారు. కానీ సూర్యాస్తమయం తర్వాత ఇంటి నుంచి బయటకు రావడానికి భయ పడతారు. వారితో పలుసార్లు కలిసి పొరపాటు చేశాను'అని నితీశ్ కుమార్ ఆదివారం మీడియాతో చెప్పారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ తమ సీఎం అభ్యర్థి అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్.. నితీశ్ కుమార్‌కు మహా కూటమి తలుపులు తెరిచే ఉన్నాయని వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. గత ఏప్రిల్-జూన్ నెలల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి బీజేపీ కొద్ది దూరంలో నిలిచింది. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నితీశ్ కుమార్ సారధ్యంలోని జేడీయూ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సారధ్యంలోని టీడీపీ మద్దతు కీలకంగా మారింది.

## కమిటీ ఎలక్షన్స్ లో ఏడు అభ్యర్థులని ఎన్నుకునారు..

**తెలంగాణ వీణ/నాచారం:**

ఈసీ నగర్ లో గల హౌసింగ్ సొసైటీ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. జనవరి 5 ఆదివారం రోజున జరిగిన కమిటీ ఎలక్షన్స్ లో ఏడు అభ్యర్థులని ఎన్నుకునారు. ఈ కార్యక్రమంలో జగ్గా రాజు ప్యానెల్ లో ఐదు మది విజయం సాధించారు అందులో భాగంగా కాసుల ఇందిరా ఆనంద్ రాజ్ గౌడ్ మెజార్టీతో గెలుపొందారు. కార్యక్రమంలో బిక్షపతి, అనంద్ రాజ్ గౌడ్, పద్మిని, మల్లేష్, శ్రావణ్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



మొదటిపేజీ తరువాయి

## ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

రైతు భరోసా పథకానికి మంగళం పాడారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్న వేళ, మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రంలో రైతు భరోసా అందిస్తున్నామని ప్రకటించారు. అంతేకాకుండా, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతు భరోసా నగదును పెంచామని పొన్నం వివరించారు. ఇక, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరుగుతోందని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని మంత్రి పొన్నం చెప్పారు.

## మాణికేశ్వర్నగర్లో ప్రభుత్వాసుపత్రి నిర్మించాలి వినతి పత్రం..

### తార్నాక డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

మాణికేశ్వర్నగర్లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని కోరుతూ మాణికేశ్వర్నగర్ వడ్డెర బస్తీ నాయకులు హైదరాబాద్ ఇన్చార్జి, మంత్రి పొన్నం ప్రభాకర్ను శనివారం కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా బస్తీ నాయకులు మాట్లా డుతూ..గత ప్రభుత్వ హయాంలో దవాఖాన నిర్మిం చాలంటూ బస్తీ వాసులమంతా దాదాపు 150 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టామ న్నారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే హాస్పిటల్ నిర్మిస్తామని చెప్పి దీక్షలు విరమింపజేశారని తర్వాత పట్టించుకోలేదని మంత్రి దృష్టికి తీసుకె ళ్లారు. ఇదే విషయమై ఎంపీ అనిల్ కుమార్ యాద వెను కూడా కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్,మాజీ వార్డుమెంబర్ లాజరస్, కాంగ్రెస్ డీసీసీ సెక్రటరీ వరికుప్పల రవి, గండికోట వెంకటేశ్, ఏ. లింగయ్య, జైదీప్, అశోక్, నర్సింహ, బోదాసు వెంకటేశ్, ముత్తయ్య, పల్లపు కుమార్, కే నర్సింహ తదితరులు ఉన్నారు.



# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప పథకాలు ఇస్తుంది.

## మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు

**తెలంగాణా వీణా హైదరాబాద్**

రైతు భరోసా కింద రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చాలా సంతోషం. హర్షణీయమని టి పి సీ సీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటు ఎకరాకు 10 వేల రూపాయల నుంచి 12 వేల రూపాయల భరోసా ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో పాటు మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఇంతటి ఆర్థిక నిర్బంధం, తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి, ఆర్థిక విధ్వంసం చేసింది.అనాలోచిత నిర్ణయాలు, ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం అడ్డగోలు వ్యవహారాలు, కనిషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడంతో రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలిపోయింది.రాష్ట్రం 7 లక్షల కోట్ల రూపాయల అప్పులతో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నరు.అయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడ వెనకడకుండా ప్రజలకు మేలు చేస్తున్నామన్నారు.22 వేల కోట్లతో రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేసాము.. ధాన్యం కొనుగోలు కు క్వింటాలు కు 500 రూపాయల బోనస్ ఇచ్చాం.గత ఏడాది రైతు భరోసా ఇచ్చాము.. ఈ ఏడాది జనవరి 26 నుంచి 12 వేల రూపాయలు ఎకరాకు భరోసా పెంచి ఇస్తున్నాం.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు, కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు.ఇలాంటి గొప్ప పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని. ప్రతిపక్ష బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ లు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి పనులు చేసిన కూడా భరించలేకపోతున్నాయ న్నారు.జనవరి 26 నుంచి చేపడుతున్న రైతు భరోసా కార్యక్రమాలపై ప్రజలు, రైతులు, పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు.



## గాంధీ భవన్ లో ఘనంగా రైతు భరోసా సంబరాలు.

**తెలంగాణ వీణా హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి చేపడుతున్న భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అమలు చేస్తుండడం పట్ల టీపీసీసీ హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం గాంధీ భవన్ లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న హామీని నెరవేర్చుతుందని హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు మిఠాయిలు పంచుకొని సంబరాలు చేశారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి సివిల్ సప్లై కన్వీనర్ మహంకాళీ జిల్లా సికింద్రాబాద్ తార్నాక డివిజన్ తునుకోజు శ్రీనివాస్ చారి,నాయకులు వీరన్న, ఉపేందర్ యాదవ్, బిక్షపతి యాదవ్, రామకృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొని పోచయ్య యాదవ్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు కలిసి వినతి పత్రం అందజేసిన గ్రేటర్ హైదరాబాద్అధ్యక్షుడు మల్లికంటి వీరన్న..

**తెలంగాణ వీణ/తార్నాక:**

జాతీయ మట్టికల బోర్డు ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా కుమ్మరులు ప్రజాపతిగా పిలువబడతారని కావున బీసీల లిస్టులో చేర్చాలని పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని అఖిల భారతీయ కుమ్మర శాలివాహన ప్రజాపతి కుంభకర్ మా సాంగ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి వినత్ పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరుదొడ్డి శివానంద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై వీర శంకర్ రాష్ట్ర యువజన అధ్యక్షులు కాకులారం హనుమంత్ హైదరాబాద్ అధ్యక్షులు మల్లికంటి వీరన్న రాష్ట్ర నాయకుల మిట్టలాల్ కొల్లంపల్లి స్వామి అనేకమంది కుమ్మరి సంఘం నాయకులుపాల్గొన్నారు.



## సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఎస్)రాష్ట్ర అధ్యక్షుడిగా బాన్సువాడ వేదాంత్ మౌర్య

**తెలంగాణ వీణ/ఓయూ:**

రెండు దశాబ్దాలుగా అసమానతలపై, మూఢనమ్మకాల నిర్మలకోసం నిరంతరం ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని నెలకొల్పుతూ పని చేస్తున్నటువంటి సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన రాష్ట్ర కమిటీనీ భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యుడు జే రవి అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో వేయడం జరిగింది. నిరంతరం ప్రజలలో ఉన్నటువంటి అందా మూడవిశ్వాసాలని ప్రాలదొలుతు,విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం నెలకొల్పుతూ,ప్రజాస్వామ్యలో జరుగుతున్నటువంటి ఎన్నో సమస్యల పైన నిరంతరం పనిచేస్తూ విద్యార్థి సమస్యల పైన పనిచేస్తూ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ఎందరో మహనీయుల కలలుకన్నా భావి భారతదేశం కోసం కృషి చేస్తున్న దాంట్లో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఒకటనీ, ఇంత గొప్ప చరిత కలిగినటువంటి సంఘంలో గత 12 సంవత్సరాలుగా పనిచేస్తూ నేడు రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలను ఇవ్వడం జరిగింది. నా పైన ఉంచినటువంటి ఈ బాధ్యతను తూచా తప్పకుండా ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతిగా నిజాయితీగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని వేదాంత మోర్య స్పందించడం జరిగింది.






# ఫీజు బకాయిలు చెల్లించాలి..

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్..

**తెలంగాణ వీణ/ఓయూ:**

బీసీ కాలేజ్ హాస్టల్స్ కు సొంతభవనాలు కేటాయించాలని, యూనివర్సిటీలో పీజీ తదితర కోర్సులు చదువుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫుల్ మెస్ చార్జీల స్కీమ్ పునరుద్ధరించాలని, ఫీజు బకాయిలు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ విద్యార్థుల రాష్ట్ర మహాసభను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు బీసీ సంఘాల



నాయకులు నీల వెంకటేష్,గుజ్జా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ హాస్టళ్లకు సొంత భవనాలు అన్ని సౌకర్యాలతో నిర్మించాలి , ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, బీసీ విద్యార్థుల స్కాలర్షిప్ లను పెంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను నెరవేర్చని పక్షంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విద్యార్థులతో,బీసీ సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పాలి


**విలువల విద్యాబోధనలో తెలుగు హిందీ ఉపాధ్యాయుల కృషీ గొప్పది ప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ పిలుపు..**

**బోధన అనుభవంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ పాత్ర గొప్పది ఆర్ యు.పీ.పీ టి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానంమోని నరసింహులు**

చదువు తోపాటు వినయం మంచి తనం విలువలు లాంటి సంస్కారాన్ని నేర్పుతున్న బాషోపాధ్యయుల సేవలు మహెూన్నతమైనవని . ప్రముఖ సంఘ సేవకులు సామాజికవేత్త నక్క శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు ఆదివారం ఉదయం వనస్థలిపురంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ (ఆర్ యు.పీ. పీ )రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను లాంచనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె గోపాల్ జి అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానామోని నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటస్వామి రాష్ట్ర బాధ్యులు పరమేష్ జానకి రాములు గోపాల్ జిల్లా బాధ్యులు లక్ష్మయ్య బాలస్వామి జగన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కోఆర్డినేటర్ చైతన్య రెడ్డి ప్రముఖ డిజైనర్ యాద గిరి తదితరులు పాల్గొనగా అనంతరం నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పద్యాలు శ్లోకాలు చిన్న చిన్న కథలు విద్యార్థులలో దారనా శక్తిని పెంపొందిస్తాయని . పెద్దలపట్ల గౌరవభావం చిన్నలపట్ల ఏ విధంగా మెలగాలని విద్యార్థులకు ఉద్బోధించాలని ఆయన అన్నారు చిన్ననాటి నుంచి విద్యార్థులలో కవిత్వం చిత్ర లేఖనం లాంటి ప్రక్రియలు జీవన విధానానికి బాటలు వేస్తాయని ఆయన వివరించారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామాని నరసింహులు మాట్లాడుతూ పాఠశాలలో ఒక గుణాత్మకమైన మార్పు కోసం కృషి చేస్తున్నది తెలుగు హిందీ పండితులేనని శతక పద్యాలు గేయాలు దోహాలు మానవీయ విలువలను పెంపొందిస్తాయని. జీవితాంతం మనసులో అవి నాటకపోతాయని నరసింహులు వివరించారు అనంతరం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె .గోపాల్ జి మాట్లాడుతూ విద్యా విషయంలో రంగారెడ్డి జిల్లా ముందుండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చిన్ననాటి నుంచే విద్యార్థులకు కథా కథన పద్ధతి అనుసరించి గొప్ప బోధన జరుగుతుందని దీని ఫలితాలు ఒక ఐదు ఆరు సంవత్సరాల తర్వాత వైర్గతమవుతాయని మెడికల్ అలాంటి ఉపాధ్యాయులతో రంగారెడ్డి జిల్లా విద్యా వికాసం తో పరిడవిల్లుతుంది అని ఆయన వివరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటస్వామి మాట్లాడుతూ భాషా పండితుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సంస్థ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ దేనని భాషలు బోధిస్తున్న ఉపాధ్యాయుల పక్షపాతిగా తమ సంస్థ వారి పక్షాన







నిలబడి పాఠం చేస్తుందని ఆయన పేర్కొన్నారు భాష ఉపాధ్యాయుల సమస్యలు వాటి పరిష్కారాల కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన అవకాశాలు లాంటి విషయాలను ప్రముఖ హింది పండితులు గోపాల్ పిలుపుగా కార్యక్రమంలో పండిత పరిషత్ సీనియర్ నేత పరమేష్ జానకి రాములు బాలస్వామి లక్ష్మయ్య జగన్ తధాలు ప్రసంగించారు. పండిత పరిషత్ నేతలు నర్సింహులు భవాని జగదీశ్వర్ రెడ్డి లు నక్క శ్రీనివాస్ యాదవ్ దాతృత్వము కృషిపై రచించిన పద్య రత్నాలను సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ కు అందించారు. ఈ సందర్భంగా పండిత పరిషత్ నేతలను అక్క శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు

# ఉచిత వైద్య పరీక్షలు మందులు అందజేత

**తెలంగాణ వీణ ఆలేరు మండలం జనవరి 5**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో అభయ ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సొంత నిధులతో ఒక దినం వారి షుగర్ లెవెల్స్ పరీక్షల పరికరం మరియు బీపీ లెవెల్ పరీక్ష పరికరం అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ప్రతిరోజు ఈ పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు నిరంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి తగిన వైద్యుల సూచన మేరకు మందులు ఆరోగ్య వ్యాయమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు జాంగిర్, కాల్వ నర్సిరెడ్డి, శ్రీశైలం, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పండగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార అవార్డులు

**రామాయంపేట తెలంగాణ వీణ**

పురపాలక సంఘం రామాయంపేటకు చెందిన మహాత్మ జ్యోతి బాపూలే కమిటీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని శ్రీనివాస్ ముదిరాజ్ కు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార అవార్డును శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అందజేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల చేతిలో భారతీయులు అల్లాడిపోతున్న సమయంలో పెద్దదారి వ్యవస్థను కూకటివేళ్లతో సహా కదిలించిన మహాత్ముడు అని తనను జైలులో నిర్బంధించగా జైలు గోడలను బద్దలు కొట్టుకొని వచ్చిన మహాబలవంతుడని ఉన్నవారి దగ్గర దోచి లేని వారికి పంచి పెట్టే వాడని బలహీన వర్గాల ఆశాజ్యోతి పండగ సాయన్న అంటూ పండగ సాయన్న గురించి తాను చేసినటువంటి ఎన్నో సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి మహిపాల్ యాదవ్ నిజ్జన రమేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి.

## - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.

**లక్షెటిపేట, జనవరి 05:( తెలంగాణ వీణ ):**

ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆదివారం మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పర్యవేక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...... ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం త్వరితగతులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణంలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. మూడు మండలాలు ప్రజలకు ఈ ప్రభుత్వాసుపత్రి ఉత్తమమైన సేవలందించే విధంగా అధికారులు పనిచేయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎలాంటి సిబ్బంది కొరత, అన్ని రకాల సదుపాయాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రామ శాఖ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

**తెలంగాణ వీణ ఆలేరు మండలం జనవరి 5**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గని మురళి గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంద్రు జాంగిర్, ఉపేందర్, నాగరాజు, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## సిపియం మండల కార్యదర్శి :షేక్ యాకుబ్

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి జనవరి 5:**

గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామములో రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల చేయటం జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని యాకూబ్ అన్నారు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూస్తుందని కూలీలు అసంఘటిత రంగ కార్మికులకు వలసలు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు బిఆర్ యస్ ను తిరస్కరించి,కాంగ్రెస్ ఆరు గారెంటీల అనేక వాగ్దానాన్ని నమ్మి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని యాకూబ్ అన్నారు కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా విజయవంతంగా అమలు చేస్తూ కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతుందని అన్నారు.గ్యాస్, రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు మేధావులు ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీకి అండగా నిలవాలని లౌకిక ప్రజాస్వామిక విలువల ప్రజల్ని పోరాటాలకు సంబంధించి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రేవూరి హుస్సేన్, కపిల్, టేకుమట్ల సత్యం, బండ్ల వెంకన్న, పోలేపల్లి లచ్చయ్య, పిట్ట కృష్ణ, గుణగంటి సైదమ్మ, ఎల్ కిరీటమ్మ, బి స్వప్న,నిమ్మల మౌనిక, బన్నీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తోంది.

## - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్.

**జన్నారం5 జనవరి (తెలంగాణ వీణ )**

రైతన్న మేలుకోరే ఏకైక ప్రభుత్వం తమ కాంగ్రెస్ దే అనని,అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం మండలంలోని కడెం ప్రాజెక్ట్ దిగువన రబీ పంట సాగు చేసే రైతుల వ్యవసాయ పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం 9 కోట్ల46 లక్షలు మంజూరు చేసిందని, పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకోని పూడికతీతకు పూనుకుందని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను గాలికి వొదిలేసిందని మండిపడ్డారు. 1సంవత్సరంలోనే ప్రాజెక్టుకు పునర్ వైభవం తీసుకోచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కడెం ప్రాజెక్ట్ మళ్ళీ పూర్వవైభవం సంతరించుకుందని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. యాసంగి పంట పండించే రైతులు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. 17వేల ఎకరాలకు నిరందుతుందని, సకాలంలో పంటలను పండించాలన్నారు. త్వరలో రైతు భరోసా పథకం కింద 12వేల రూపాయలు అందిస్తామని తెలిపారు.సాగు రైతులతో పాటు కౌలు రైతులకు సైతం ప్రభుత్వం చేయూత నందించనుందని పేర్కొన్నారు. కొందరు మూరు?లు రైతులను తప్పుద్రోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

**తెలంగాణ వీణ కోరుట్ల జనవరి 5:-**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్లకు చెందిన అడ్లగట్ల గంగాధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఫంక్షన్ హాల్ యజమాని కటుకం జగదీశ్వర్, అబాకస్ శిక్షకులు అడ్లగట్ల గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మా ఐ కేర్ కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తెలంగాణ వీణ బ్యూరో కోరుట్ల న్యూస్ (జనవరి 05):**

పట్టణంలోని మా ఐ కేర్ ఆప్టికల్స్ కోరుట్ల ప్రెస్ క్లబ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లబించించినట్లు నేత్రవైద్య వైద్యులు డా.ముబీన్ అన్నారు. శిభిరాన్ని ఇండియన్ మెడికల్ రాష్ట్ర నాయకులు, వైద్యులు డా.అనూప్ రావు, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్, లయన్స్ క్లబ్ విజాన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుదారి దత్త గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు.శిభిరంలో సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 52 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించారు.వీరిని సోమవారం కరీంనగర్ తరలించి ఉచిత రవాణా భోజన వసతులతో కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, పాత్రికేయులు కల్వకోట చంద్ర ప్రకాష్, సలీమ్ ఫరూక్, మహమ్మద్ హైమత్ తదితరులు పాల్గొన్నారు.



# టైగర్ జోన్ నీ వెంటనే రద్దు చేయాలి.

## - అదిలాబాద్ ఎంపీ కి వినతి

## పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం.

టైగర్ జోన్ అంశాల వల్ల ప్రజలు ఎన్నోవస్తులు పడుతున్నారని వెంటనే టైగర్ జోన్ ను రద్దు చేయాలని పిడిఎస్యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ప్రభంజనం కోరారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలో అదిలాబాద్ ఎంపీ ఎడం నాగేష్ నుమర్యాదగా కలిసిపలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

ఎంపీ తో జన్నారం మండల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభంజనం మాట్లాడుతూ టైగర్ జోన్ నీ వెంటనే రద్దు చేసి స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని ఎంపీని కోరడం జరిగిందని,రోజురోజుకీ అటవీ శాఖ అధికారుల ఆగడాలు ఎక్కువైతున్నాయని , ఫారెస్ట్ అధికారుల బెదిరింపులకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ఎంపీకి వివరించారు. టైగర్ జోన్ పరిధిలోని రాకపోకల మీద ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు. అడవిలోకి వెదురు సేకరణ కోసం అనుమతి ఇవ్వాలని.వెదురు ఉత్పత్తుల మీద నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, కోరగా ఎంపీ పార్లమెంటులో ఈ విషయాన్ని చర్చిస్తానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# పట్టణ కమిటీని రద్దు చేశాం.

## - అంబేద్కర్ మండల కమిటీ అధ్యక్షుడు రాందాస్

**లక్షెట్టిపేట, జనవరి05: ( తెలంగాణ వీణ ):**

అంబేద్కర్ యువజన సంఘం నియమ నిబంధనలు అతిక్రమించినందుకు పట్టణ కమిటీని రద్దు చేసినట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు ముల్కల రాందాస్, ప్రధాన కార్యదర్శి భైరం రవి లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని నెలలుగా పట్టణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తమ పరిధిని విస్మరించి ప్రవర్తించడం బాధాకరమన్నారు. పలుమార్లు ఇప్పటికే నియమ నిబంధనలు పాటించాలని హెచ్చరించినప్పటికీ కూడా తమ విధానాలు మార్చుకోకపోవడంతోనే తప్పనిసరి పరిస్థితుల్లో కమిటీని రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. పట్టణ కమిటీని గతంలో ఏర్పాటు చేసిన క్రమంలోనే నిబంధనల మేరకు పని చేయాలని, అంబేద్కరిజంను కాపాడాలని వారికి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. హద్దులు దాటి సీనియర్స్ కు విలువ లేకుండా చేయడం, కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వ్యవహరించడంతో పట్టణ కమిటీని రద్దు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా త్వరలోనే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను కలిసి అసంపూర్తిగా ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సహకరించాలని కోరనున్నట్లు తెలిపారు. అదే విధంగా రాబోయే రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రచిస్తున్నామన్నారు. అంబేద్కర్ యువజన సంఘం కోసం అధికారిక వాట్సాప్ గ్రూప్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రద్దు చేసిన పట్టణ కమిటీ లోని సభ్యులను వెసులుబాటును బట్టి మండల కమిటీలోకి తీసుకుంటామన్నారు. ఇకపై ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సంఘం నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పాత విధానంలోనే మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ సభ్యులందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, చిప్పకుర్తి నారాయణ, అవునూరి లచ్చన్న, మాజీ మండలాధ్యక్షుడు దొంత నర్సయ్య, అసాది పురుషోత్తం,బిరుదుల ధర్మయ్య,లింగంపల్లి వెంకటేష్, చొప్పదండి రమేష్,గరిసే రవీందర్, పెండెం సత్తన్న, మినుముల జనార్దన్,చుంచు రమేష్, కలాల రమేష్, గొడిశెల రవీందర్, మంచాల రాయలింగు, ముల్కల రంజిత్, బండి శ్రీనివాస్,గోడిశెల రాజేష్, సురమళ్ళ ఏసన్న, గుత్తికొండ శ్రీధర్,మామిడి సందీప్,కోడి ప్రేమానందం, మినుముల శాంతి కుమార్,చాతరాజు రమేష్,మాజీ పట్టణ అధ్యక్షులు బోనగిరి కుమార్, బోనగిరి మహేష్,లింగంపెల్లి తిరుపతి,వేముల ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటే దోహదం

## - నీలం మధు ముదిరాజ్.

## - సక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో - నీలం మధు

**సంగారెడ్డి/ జనవరి 5 / తెలంగాణ వీణ :**

స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, %వఇ% సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# పెద్ద చెరువు నుండి పంట పొలాలకు నీళ్లను వదిలిన ఝాన్సీ లింగాపూర్ గ్రామస్తులు

**రామాయంపేట తెలంగాణ వీణ**

రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పెద్ద చెరువు నుండి పంట పొలాలకు నీటిని వదలాలని లింగాపూర్ గ్రామస్తులు యువకులు కలిసి ఆదివారం రోజున తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా మత్స్యకార శాఖ గ్రామ చైర్మన్ మానెగల రామకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామమాజీ సర్పంచ్ పంబాల జ్యోతి శ్రీనివాస్ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆయకట్ట మాజీ చైర్మన్ సాకలి పోచయ్యలు అందరం కలిసి రామాయంపేట మండల తహసిల్దార్ రజనీకుమారి వద్ద పర్మిషన్ తీసుకుని పెద్ద చెరువు నుండి పంట పొలాల్లోకి నీటిని వదిలామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మత్స్యకార శాఖ గ్రామ చైర్మన్ మానెగల రామకృష్ణయ్య గ్రామ మాజీ సర్పంచ్ పంబాల జ్యోతి శ్రీనివాస్ ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆయకట్ట మాజీ చైర్మన్ సాకలి పోచయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్

**తెలంగాణ వీణ జనవరి 5 ఇల్లంతకుంట**

ప్రజలకు నిరంతరం సమాచారం అందించడంలో పత్రికల పాత్ర కీలకమని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం జరిగే సంఘటనలు ప్రజలకు చేరే వేయడంలో తెలంగాణ వీణ దినపత్రిక కీలక భూమిక పోషిస్తుందని, ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు వారధిగా నిలుస్తుంది అన్నారు. ప్రజలకు నిజాన్ని నిర్భయంగా తెలియజేసినప్పుడే పత్రికలకు మరింత విలువల పెరుగుతాయని తెలంగాణ వీణ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి ,సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ప్రెసిండెంట్ మారుపాక అనిల్ కుమార్, సీనియర్ పాత్రికేయులు సాక్షి రిపోర్టర్ కొయ్యడ రాజయ్య, తెలంగాణ వీణ మండల రిపోర్టర్ బండారి శ్రీనివాస్, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు



# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

**పటాన్చెరు / జనవరి 5 / తెలంగాణ వీణ:**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గారు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి రమణి సన్నిహితులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు ఎల్వోసీ అందజేత

## ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబం

**ధర్మారం –తెలంగాణ వీణ జనవరి 05**

ధర్మారం మండలం నరసింహులపల్లి గ్రామానికి చెందిన లైసెట్టి లక్ష్మీ అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో పలువురు కాంగ్రెస్ నాయకులు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మూడు లక్షల రూపాయల విలువైన ఎల్వోసీ ని ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ కుటుంబానికి విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు. దీనితో హైదరాబాద్ లోని ఎం ఎన్ జె ఆసుపత్రిలో చికిత్స పొందుతామని భాదితకుటుంబ సభ్యులు తెలుపుతు విప్ కు ధన్యవాదాలు తెలిపారు.



# పొలంలో పడి ఊపిరి ఆడక ఓ వ్యక్తి మృతి

**రామాయంపేట తెలంగాణ వీణ**

రామయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పొలంలో పడి ఊపిరాడక ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రాయలపూర్ గ్రామానికి చెందిన గజం చంద్రం తన వ్యవసాయ పొలం వద్ద పొలం మడిని చేతిపారతో చదును చేస్తుండగా ప్రమాద వశాత్తు నీటిలో పడ్డాడని ఆది గమనించిన కుటుంబ సభ్యులు తనను వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా దారి మధ్యలో మృతి చెందాడు అని వారు తెలిపారు.



# వికలాంగులకు బస్సు పాసులు అందజేసిన వీరాచారి.

## వికలాంగులకు అండగా ఉంటా

**శంషాబాద్. జనవరి 5. తెలంగాణ వీణ .**

వికలాంగుల సంక్షేమానికి తాను కృషి చేస్తాను అని మాజీ వార్డ్ సభ్యులు కే. వీర చారి అన్నారు ఆదివారం నాడు శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ఉన్న 25 మంది వికలాంగులకు తన సొంత ఖర్చుతో ఉచిత డిస్ట్రిక్ బస్ పాసులను హైదరాబాద్ ఆర్టీసీ డిపో 2 అధికారులు నాయిని అంజయ్య అద్వర్యం లో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అందుబాటులో ఉంటానని అన్నారు. వారికి ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ. అండగా ఉంటానని స్పష్టం చేసారు. గ్రామాన్ని అభివృద్ధి పదం లో నడిపించేందుకు తాను ముందుంటానని తెలిపారు ఈ కార్యిక్రమంలో సుల్తాన్పల్లి గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు కె. వీరాచారి , పి. భీష్మ గౌడ్ , బి. నరేష్ , బి. రాజు, బి. శేఖర్, డి. కుమార్ . కృష్ణ దివ్యగులు రమేష్ , లలిత , రాజు తదితరులు పాల్గొన్నారు .



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
06 సోమవారం, జనవరి 2025



# 'సూరారం గ్రామంలో "పంబారట్టు వేడుక'

- హాజరైన వందలాది అయ్యప్ప భక్తులు
- కన్నె స్వాముల పేటతుల్లులు.. మహిళల మంగళహారతులు
- జనసంద్రంగా మారిన గ్రామం

**మహాదేవ్ పూర్ జనవరి 05**

**తెలంగాణ వీణ**

మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామంలో అయ్యప్పస్వామి పంబారట్టు మహోత్సవం నాగరాజు అయ్యగారు, ఆలయ అర్చకులు సత్యనారాయణ గ్రామంలోని మాలధారణ భక్తులు వైభవంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అయ్యప్పను అలంకరించిన ఊరేగింపు వాహనంపై ప్రతిష్ఠించారు. గ్రామంలోని శివాకేశవాలయం నుంచి దీక్షాపరులు, భక్తుల ఆధ్వర్యంలో స్వామి ఊరేగింపు వైభవంగా ప్రారంభించారు. మహిళలు మంగళహారులతో స్వాగతం పలకగా భక్తులు మొక్కులు సమర్పించారు. అయ్యప్ప మాలాధారణ స్వాములు భక్తి పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు, అనంతరం పవిత్ర గోదావరి నదిలో అయ్యప్ప విగ్రహాన్ని ప్రతిష్ఠించి పండితులు నాగరాజు శర్మ వేదమంత్రోచ్చరణల నడుమ అయ్యప్పస్వామిని కొలుస్తూ పాలు, పెరుగు, నెయ్యి, భస్మం(విభూది), పంచదార, చందనం, పసుపు, పండ్లు, తేనె, జలంతో వేలాదిగా తరలివచ్చిన మాళదారులు, భక్తుల సమక్షంలో అభిషేకం చేశారు. అభిషేక సమయంలో ఆకాశంలో గరుడ పక్షులు సంచరించడంతో అయ్యప్పస్వామి గరుడ రూపంలో వేడుకను తిలకించేందుకు వచ్చాడని మాలధారణ స్వాములు చేతులు జోడించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్మరించారు. అనంతరం అయ్యప్పస్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పొడి శెట్టి రమేష్ బండం విశ్వాస్ రెడ్డి మరియూ కన్య స్వాములు కత్తి స్వాములు గంట స్వాములు గధ స్వాములు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# గంగాధర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ

**తెలంగాణ వీణ జనవరి 5 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో ప్రముఖ పురోహితులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభోగ నిర్వహించారు. పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన ప్రేమ్

## అభినందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**తెలంగాణ వీణ జనవరి 5 కల్వకుర్తి**

మారుమూల రెడ్యతాండ నుంచి తెలంగాణ రాష్ట్రం డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికల్లలో ప్రధాన కార్యదర్శి గా భారీ మెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్ కు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఈ రోజు రాష్ట్ర సెక్రటేరియేట్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉద్యమమే తన ఊపిరిగా పెట్టుకొని విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషిస్తూనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించి రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ గత ప్రభుత్వంలో బంగారు తెలంగాణలో భాగమై ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా పనిచేస్తూ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించాలని 10 సంవత్సరాలు పోరాటం చేసి ఇప్పుడు తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా జరిగిన ఉద్యోగ సంఘ ఎన్నికలలో ప్రేమ్ భారీ మెజారిటీ తో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ జిల్లెల్ల దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్ రమణ గౌడ్ బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# హస్తన్ని విమర్శించే నైతికత బిఆర్ఎస్ కు లేదు

- స్థాయిని మించిన మాటలతో కోటలు కట్టలేరు
- క్వారీల కాంట్రాక్టర్లు ఎవరి బినామీలు?
- చిట్టా విప్పితే పుట్టగతులు ఉండవు
- గీతకు చరమగీతం పాడిన హస్తం నేతలు

**మహాదేవపూర్ జనవరి 05 తెలంగాణ వీణ**

ప్రస్తుతమున్న ఇసుక క్వారీల కాంట్రాక్టర్లు అందరూ కూడా మీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లే అయినా కూడా మా మంత్రి ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఉంటున్నాడు. నీవు మా కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళను విమర్శించావు ఈరోజు బిఆర్ఎస్ పార్టీ లో ఉండి మా పార్టీ వాళ్ళను విమర్శిస్తున్నావు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళను విమర్శించిన అంత మాత్రాన నీవు సెలబ్రెటీ కాలేవు నిన్ను ఎవరైతే ప్రోత్సహిస్తున్నారో వాళ్లు ఎన్నటికీ సెలబ్రిటీ కాలేరు. గుర్తుపెట్టుకో గీత ఎప్పటికైనా పులి పులి నే.. నక్క నక్కనే. నీ మాటలను నిన్ను చూస్తే ఆడ జాతికి సిగ్గుచేటు ఇకనైనా నీ మాటలు మానుకో లేకుంటే నీకు తగిన బుద్ధి చెప్పక తప్పదు నీవు మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ వాళ్ళను ఎట్లా పడితే అట్లా మాటలంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నాం. ఎంక్వయిరీ చేసుకో ఇప్పుడున్న ఇసుక క్వారీలు కూడా మీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్ళవే బోయుడు లేని గొర్రె మందల్లా ఉంది నీ వ్యవహారం అంతా మా నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని హెచ్చరిస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కోట సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య లు ఉన్నారు.



# శంషాబాద్ రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడిగా మాదిరెడ్డి శివారెడ్డి.

**శంషాబాద్. జనవరి 5.**

**తెలంగాణ వీణ**

శంషాబాద్ మండల రెడ్డి సేవ సమితి ఉపాధ్యక్షుడిగా రాళ్లగూడ కు చెందిన మాదిరెడ్డి శివారెడ్డి నియమితులయ్యారు . రెడ్డి సేవా సమితి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఉపాధ్యక్ష పదవి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి ద్వారా సంఘం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సేవా సమితి ద్వారా చేసుకున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తానని అన్నారు . సభ్యులందరి సహకారంతో రెడ్డి సేవా కార్యక్రమాలను విస్తరించడానికి కృషి చేస్తానని శివారెడ్డి స్పష్టం చేశారు.

# నిరు పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ నేతలు

- మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి
- పిఎసిఎస్ డైరెక్టర్ .బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశం పుల్లరెడ్డి

**తెలంగాణ వీణ జనవరి 5 కల్వకుర్తి**

కల్వకుర్తి మండలం మర్చాల గ్రామంలో కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కడారి వెంకటయ్య(సీతరాములు)మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మార్చాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వెంకటయ్య తల్లి అయిన బాలమ్మ కి 5500 /-వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వట్టేపు బాలయ్య,మాజీ సర్పంచ్ సునీత వెంకటరెడ్డి వట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్ మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు మాజీ వార్డు సభ్యులు రామ్ రెడ్డి డొక్క లింగం నరేష్ గౌడ్,చెదురుపల్లి కృష్ణయ్య కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ పార్టీ సినియర్ ఎండి నిజం సర్కార్ తాండ్ర తిరుపతయ్య యువ నాయకులు వట్టేపు గణేష్ రాజు జంగయ్య తదితరులు పాల్గొన్నారు



# కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్పూర్ / జనవరి 5 / తెలంగాణ వీణ :**

నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో గల విగ్నేశ్వర కాలనీ అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. మంచినీటి గుర్తుతో నిత్యం ఇబ్బందులు పడే మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీళ్లు అందించిన ఘనత తమ పాలకవర్గానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, బిజిలి రాజు, చంద్రకళ గోపాల్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ప్రజా పాలన కాదు, దగా పాలన.

**కృష్ణ తెలంగాణ వీణ**

గత సంవత్సర కాలంగా అధికారంలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి సర్కారు సావు కబురు సల్లగా చెప్పినట్లు, మా ఆర్థిక పరిస్థితి ఏమి బాగాలేదు అర్థం చేసుకోండని చెప్పి ప్రెస్ మీట్ చెప్పడం వీడ్డురమన్నారు.

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష్యంలో ఉన్న రేవంత్ రెడ్డి రైతు బంద్ మూడు సీజన్లకు ఇవ్వాలని అడిగి, మేము అధికారంలోకి వస్తే ఎకరాకు 7,500/- ఇస్తామని, సంవత్సరానికి 15,000/- రూపాయలు ఇస్తామని కనబడ్డ ప్రతి గుడి మీద ప్రమాణం చేసి, సంవత్సరకాలంగా రెండు సీజన్ల డబ్బులు ఎగురగొట్టి, ఇప్పుడు ఖజానాలో డబ్బులు లేవని 15,000/- రూపాయలు ఇవ్వలేము, 12,000/- రూపాయలు ఇస్తామని మాట మార్చిన రేవంత్ రెడ్డి దగా పాలనను చేస్తుందన్నారు.రెండు లక్షల రుణ మాఫీ చేయలేదు , ?కౌలు రైతులకు 12,000/- ఏమైంది , మహిళలకు 2,500/- ఇవ్వలేదు,ఆటో యజమానులకు 1,000/- ఊసేలేదు ,డిగ్రీ పూర్తయిన విద్యార్థినులకు స్కూటీలేమైనవి ,తులం బంగారమేది ,వృధాప్యపింఛన్లు 4,000/- ఏమైనవి ,డబుల్ బెడ్ రూముల విషయమేమైంది 24 గంటల కరెంట్ ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలువదు

ఆర్థిక వ్యవస్థ పైన అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలు, గ్యారంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కారుకు గుణపాఠం చెప్పే రోజు ఎంతోదూరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్,మజ్జిగ సురేష్, జెగ్గిలి ఉసెనప్ప,జి శ్రీనివాస, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, డీకే కిష్టప్ప, నారాయణ బట్, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, శంకరయ్య శెట్టిబి శంకరప్ప,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మాదిగల కవాతును విజయవంతం చేయండి

## – రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ మాదిగ

**చిగురుమామిడి తెలంగాణ వీణ:**


ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న నిర్వహించనున్న కళానాయకుల కవాతును విజయవంతం చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ కోసం పోరాటం కొనసాగుతోందని పేర్కొన్నారు.వర్గీకరణ వల్ల ఎస్సీలలోని అన్ని కులాలకు సమ న్యాయం జరుగుతుందని, అది ఎస్సీ సమాజాభివృద్ధికి కీలకమని అన్నారు. కొందరు వర్గీకరణను వ్యతిరేకిస్తూ అడ్డుకోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీరామ్,ఆందాసి నారయణ,బోయిని సమ్మన్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# పాత మిల్ మేకర్ కంపెనీ లో దొంగతనానికి పాల్పడ్డ గుర్తుతెలియని దొంగలు

**రామాయంపేట తెలంగాణ వీణ**

పురపాలక సంఘం రామాయంపేట శివారులో గల పాత మిల్ మేకర్ కంపెనీలో గుర్తుతెలియని దొంగలు దొంగతనానికి పాల్పడ్డారని అటువైపు వెళుతున్న గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వాహనాన్ని తీసుకుని పాత మిల్ మేకర్ కంపెనీలోకి వెళ్తుండగా అది చూసిన గ్రామస్తులు రామాయంపేట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసి వారు పట్టు కోవడానికి ప్రయత్నం చేయడంతో త్రుటిలో తప్పించుకొని అక్కడే వాహనాన్ని వదిలి పెట్టిపారిపోయారని వారు తెలిపారు అనంతరం అక్కడికి చేరుకున్న రామాయంపేట పట్టణ పోలీసులు ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టి త్వరలోనే దొంగతనానికి పాల్పడ్డ నిందితులను పట్టుకుంటామని వారు అన్నారు.



# రైతుల అభివృద్ధికి కృషి చేయాలి.

## - పార్టీ కోసంకష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం కల్పిస్తాం.

## - ఎమ్మెల్యే బొజ్జు పటేల్.

**జన్నారం 5 జనవరి (తెలంగాణ వీణ )**



నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలో గలవ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూరేలా పాలకవర్గాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త జనం మెచ్చే నాయకుడిగా ఎదగాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అమ్ముడుపోయే తత్వం తనది కాదని, ప్రజాసేవె తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరికీ సమన్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ పసివుల్లా లతోపాటు డైరెక్టర్లను పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం

**చిగురుమామిడి తెలంగాణ వీణ:**

చిగురుమామిడి మండల కేంద్రంలో కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మహమ్మద్ కుతుబుద్దిన్, బొడిగ పరిశరాములకు ఘన సన్మానం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తిరుపతి రెడ్డి గారితో పాటు డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన వారికి శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు చందబోయిన పరశురాములు, నిలుగొండ కిషన్, కుతాడి కొమురయ్య, మల్లం బాలయ్య, పోటు మల్లారెడ్డి, తేలు వెంకన్న, అనవోజు బాలకృష్ణమచారి, గందె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ ప్రకృతి శక్తి స్వరూపిణి

## – బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ...

**కోరుట్ల తెలంగాణ వీణ**




స్త్రీ ప్రకృతిని నడిపించే పంచ శక్తులకు మూలమని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ‘అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం’లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. పంచభూతాలు ఏ విధంగా సృష్టిని నడిపిస్తున్నాయో, ఆ పంచ శక్తులను ఇచ్చేటువంటి మాతృశక్తి స్త్రీ మూర్తిలోనే దాగుందన్నారు. భగవంతుడు మూల ప్రకృతిని 5 శక్తులుగా విభజించి పంచ మాతృకలుగా సృష్టించాడన్నారు. ప్రపంచంలో స్త్రీని శక్తి స్వరూపినిగా గౌరవించి, ఆరాధించే సంస్కృతి కేవలం మన భారతదేశంలోనే ఉందన్నారు. ‘యత్ర నార్యాంతు పూజ్యంతే, తత్ర రమంతి దేవతాః’ అనే ఆర్యోక్తి ఆధారంగా సనాతన భారత ధర్మం ప్రతి కాలంలో స్త్రీని గౌరవించిదన్నారు. మానవ జీవన వికాసానికి స్త్రీమూర్తే ఆధారమని, కుటుంబం సక్రమంగా నడవాలంటే స్త్రీ మూర్తి మార్గమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, వడ్నాల రామారావు, భానుమూర్తి, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు జస్టిస్ ను కలిసిన దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్ తెలంగాణ వీణ ..**

కరీంనగర్ పట్టణానికి విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఇవి. వేణుగోపాల్ ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్, అద్దెంకి మహేందర్ గార్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు స్వీట్ తినిపించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు...

# కరాటే పోటీలో బంగారు పతకం సాధించిన విద్యార్థి హారిక



**రామాయంపేట తెలంగాణ వీణ**

మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో రామయంపేట కస్తూరిబా పాఠశాలకు చెందిన హారిక బంగారు పథకం సాధించింది.ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల కోచ్ హరి మాట్లాడుతూ పురపాలక సంఘం రామాయంపేటకు చెందిన హారిక తండ్రి కె దినేష్ 17 సంవత్సరాలు ఎనిమిదవ తరగతి చదువుతున్న హారిక జాతీయ స్థాయి కరాటే పోటీలో బంగారు పతకం సాధించినట్లు ఈ మెతో పాటు రామాయంపేటకు చెందిన మరో ఏడుగురు మెడల్స్ అందుకున్నారని పాఠశాల కోచ్ హరి తెలిపారు.

# కార్తీక్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**రాజేంద్రనగర్, జనవరి 5 తెలంగాణ వీణ :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ కు చెందిన అప్పారెడ్డి ముఖేష్ ఆధ్వర్యంలో నాయకులు లక్ష్మణ్, జగన్, శ్రీనివాస్, గణేష్, కిరణ్, విక్రమ్ లు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని ఆదివారం హైదరాబాద్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో నియోజకవర్గం ప్రజలు అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో తులతుగాలని ఆకాంక్షించారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు మరింత ఆదాయం పొంది సంతోషంగా ఉండాలని కోరారు. నూతన ఏడాదిలో ప్రజలు చేపట్టే ప్రతి పనికీ దేవుడు తోడుగా ఉండాలని, ఆయా పనుల్లో వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం కొనసాగించాలి

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం జనవరి 05**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని తెలంగాణ పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులందరికీ చేనేత బీమా వర్తింప చేయాలన్నారు. చేనేత రుణాలు మాఫీ చేస్తానని ఇప్పటివరకు మాఫీ చేయలేదన్నారు. ఇదివరకు ఉన్నటువంటి ఆరోగ్య బీమా ను యధావిధిగా కొనసాగించాలని చేనేత కార్మికులకు నూలుపై 40 శాతం సబ్సిడీని నేరుగా చేనేత కార్మికులకు అందజేయాలని చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తాటి లక్ష్మణ్, గుర్రం అంబదాస్, జల్ది సోమయ్య,పోచం నరసింహ,కందుల వెంకన్న, మహేశ్వరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న

## - ఇస్నాపూర్ మాజీ సర్పంచ్

## ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్

## అధ్యక్షుడు : గడ్డం శ్రీశైలం

**పటాన్చెరు/ జనవరి 5/ తెలంగాణ వీణ :**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పట్టణంలోని శ్రీ బండల మల్లన్న స్వామి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శ్రీశైలం ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.

మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. జాతర మహోత్సవం భాగంగా నిర్వహించిన, అలాగే, మెడికవర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని, భక్తులకు ఉన్న ఆరోగ్య సంబంధిత సేవలను పొందే అవకాశం గురించి అవగాహన కల్పించారు. భక్తులు ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటే, ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స పొందాలని గడ్డం శ్రీశైలం సూచించారు. జాతర మహోత్సవం, భక్తుల భక్తి ప్రపత్తులు, ఆరోగ్య సేవలు అన్నీ కలగలిసి మల్లన్న జాతరను



# సాగు భూమి ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12 వేల రైతు భరోసా అమలు

**వరంగల్ రైతు డిక్లరేషన్ వలకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడింది.... పంట నష్టానికి నియోజకవర్గానికి రూ. 9.35 కోట్ల రైతు ఖాతాల్లో జమ**

**ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ**

**నాగర్ కర్నూల్ తెలంగాణ వీణ.**

**జనవరి 05**

సాగు చేస్తున్న ప్రతి భూమికి కూడా ఏడాదికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 12 వేలు రైతు భరోసా అమలు చేస్తుందని, నిన్న జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో రైతు సంక్షేమ ప్రధాన ఎజెండాగా క్యాబినెట్ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని రైతు సంక్షేమ మే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు

నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున లేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ లో అయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతు వరంగల్ డిక్లరేషన్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతిదారిని అమలు చేసే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని ఈ నేపథ్యంలోనే నిన్నటి క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసాకి ఆమోదముద్ర వేసిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు,

బీసీ రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ మొదలైన ప్రజా సంక్షేమ లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడంతో.. ప్రతిపక్షాలు మొన్నటి వరకు ఈ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి తెరలేపాయని, నేటితో వారి నోటికి తాళాలు పడ్డట్టే అన్నారు. వరంగల్ డిక్లరేషన్ లోని రైతులకు ప్రకటించిన సన్నాలకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ రైతులందరికీ అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ కావడం జరిగిందని, రెండు లక్షల పైనున్న రైతులకు కొన్ని సాంకేతిక కారణాల వల్ల జరగలేదని, వాటిని కూడా వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్యమంత్రి



అదృష్ట తీసుకువెళ్లి త్వరలో వారికి కూడా రుణమాఫీ ప్రకటన వస్తుందన్నారు.

**పంట నష్టం రూ. 9.35 కోట్ల రైతు ఖాతాల్లో జమ..**

అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు కూడా ప్రభుత్వం పంట నష్టపరిహారం ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలో రూ. 9.35 కోట్లు రైతులకు పరిహారం నేరుగా వారి అకౌంట్లోనే జమ అయిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలపడంలో వెనుకబడిపోయామని, కావున ఈ ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజా సంక్షేమ పథకాలు ఏమేమి అమలు అయ్యాయో వాటిని సంపూర్ణంగా ప్రజలకు అర్థం చేసేందుకు మరోసారి సీఎం జిల్లాల పర్యటన చేయబోతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నరసింహారావు , కో ఆప్షన్ రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

**ముఖ్యఅతిథిగా కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు**

**అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

**కరీంనగర్ తెలంగాణ వీణ జనవరి 5**

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని కరీంనగర్ మేయర్ సునీల్ రావు తెలిపారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అమ్ము స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్ పోతుగంటి సుజాత రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో ఆదివారం కళాభారతిలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు నగర మేయర్ సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఆయన అమ్ము స్వచ్ఛంద డాక్టర్ సుజాత రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి ఇందు సెల్కార్ కంపెనీ రిఫ్రిజిరేటర్ ను రెండో బహుమతి ఎల్ఈడి టీవీ ని మూడో బహుమతి అమితారావు గెలుపొందారు. ఈ సందర్భంగా అమ్ము స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ సుజాత రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా కరీంనగర్ పట్టణంలో ముగ్గుల పోటీల నిర్వహిస్తున్నానని మన పండుగలకు ప్రతిరూపంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తన విజయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయితలుగా పద్మజ , విజయ లక్ష్మి , కీర్తి, గుగ్గిల జయశ్రీ, ,మయూరి వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్కార్ కంపెనీ ఏరియా మేనేజర్ శ్రీధర్ , డిస్ట్రిబ్యూటర్ సంపత్ , నందెల్లి రమ, సునీత, ఉమెన్స్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ లక్ష్మి, స్వప్న, శ్రీదేవి, హరికుమార్ గౌడ్, కొండూరి అనిల్ కుమార్, వినీత్ , తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ సరస్వతి శిశు మందిర్ 1981 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైకోర్టు జడ్జి ఈ .వి . వేణుగోపాల్

**కరీంనగర్ తెలంగాణ వీణ**

శ్రీపురం కాలనీలోని కోల అన్నా రెడ్డి నివాసంలో ఈరోజు శ్రీ సరస్వతి శిశుమందిర్ 1981 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైకోర్టు జడ్జి ఈ . వి. వేణుగోపాల్ మాట్లాడుతూ 44 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ కలవడం ఎంతో సంతోషమని కొనియాడారు. మీ యొక్క స్నేహబంధం ఇలాగే చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందపాల్గొన్నారకి శాలువాతో చిరు సత్కారం చేసి కృతజ్ఞత భావం తెలిపారు . ఈ కార్యక్రమంలో కోల అన్నా రెడ్డి , గౌరిశెట్టి రమేష్ , చాడ శ్రీనివాస్ , దేవళ్ళ శ్రీధర్ , జగత్పాలరావు , గామినేని రామలింగం, దయాసాగర్ , గట్టు రవీందర్ , శ్రవణ్ కుమార్ , ప్రకాష్ రావు కృష్ణారెడ్డి , బొల్లం మధు బద్దం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మర్రి నారాయణ రెడ్డి నగర్ 1 లో ముగ్గుల పోటీ

**తెలంగాణ వీణ కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లోని ఎమ్ ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు చాలా మంది పాల్గొనివారి వారి ప్రతిభను ముగ్గులు వేయుటలో చూపించారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయేతలుగా శ్రీ నాయకి మోడల్ హై స్కూల్ నుండి ముగ్గురు ఉపాధ్యాయులు, బీజేపీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి విచ్చేసి విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ - 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ గౌడ్,కోశాధికారి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్, బిక్షపతి గౌడ్, బాపిరెడ్డి, బాల్ రెడ్డి, జె.శివ కృష్ణ, రమేష్, నారాయణ, రామాంజనేయులు, మునేశ్వర్, రామారావు, శంకర్, నగేష్, రవి ముదిరాజ్, వీరాస్వామి, రాజు, శివ రామ కృష్ణ, మాలాద్రి, కాలనీ వాసులు మహిళలు తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



# జూరాల చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

## మంత్రి జూపల్లి కృష్ణా రావు

**తెలంగాణ వీణ చిన్నంబావి మండలం**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతుల వారు జూరాల నీటిని చివరి ఆయకట్టు రైతులు నీటి సమస్యను పరిష్కరించలని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకురావడంతో రైతుల అభిప్రాయ మేరకు రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు జూరాల అధికారులను ఆదేశించడంతో అధికారులు నీటిని విడుదల చేసి జూరాల చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించే దిశగా నీటిని వదలడం జరిగింది. 2 వ తేదిన మన మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలంలోని చిన్నమరూరు లిఫ్ట్ ఇరిగేషన్ లను సందర్శించినప్పుడు మా పొలాలకు నీరు అందడం లేదు అని చివరి ఆయకట్టు రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి జూరాల నీళ్లు వదలమని ఆదేశించి కాలువలో ఎలాంటి గోడలు కానీ అడ్డంకులు కానీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కూడా నీళ్లు వదలడం జరిగింది. కానీ చివరిదాకా నీళ్లు రావడం లేదని చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల రైతులు కొత్త కళ్యాణ్ రావు దగ్గరకు రావడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి రైతులతో కలిసి స్వయంగా వెళ్లి కాలువల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తాను అని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటా కోసం డి 36 కాలువ వెంట చిన్నమారూర్ నుండి బెక్కెం వరకు వివిధ గ్రామాల రైతులతో ప్రయానించి అందులో ఉన్న గోడలను తొలగించడం జరిగింది. కాలువలోని అడ్డంకులను తొలగించడంతో వెల్లటూర్, చిన్నమరూర్, అయ్యవారిపల్లి రైతులు హర్షం వ్యక్త%శీ% చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో వారివెంట లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెల్లటూర్ మాజీ సర్పంచ్ పల్లె మద్దిలేటి, ఆకుల వెంకటేష్, రమేష్, గోవిందు, ప్రకాష్, మధు, వినోద్, కుమార్ లష్కర్ లు శ్రీను, సాయిరాం, మరియు వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

# గిరిజన సాధికారత శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**జన్నారం 5 జనవరి (తెలంగాణ వీణ )**

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో తెలంగాణ ప్రభుత్వం ట్రైకార్-గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు గిరిజన సాధికారత శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.మొదటి రోజు ఆదివారం ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ, గిరిజనుల జీవన విధానం,సంస్కృతి సాంప్రదాయాలపై పలువురు నాయకులతో సుగుణక్క చర్చించారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written